# TELUGU

## STANDARD 1

# తెలుగు వాచకం

## TEACHER'S GUIDE




## MINISTRY OF EDUCATION & HUMAN RESOURCES

## Unit 1

### పుట 1

పదజాలం: నమస్కారం, నమస్కారమండి, పంతులుగారు, పంతులమ్మ, పిల్లలు.

ఉపాధ్యాయులు పిల్లలకు భాష తోపాటు మన సంస్కృతికి సంబంధించిన విషయాలు, కొన్ని మంచి అలవాట్లు ప్రవేశపెట్టాలి.( నమస్కారం, నమస్కారమండి, దయచేసి, ధన్యవాదమండి).

స్వాగతం:
ముందు టీచరు తన చేతులు జోడించి పిల్లలకు "నమస్కారమండి పిల్లలారా" అని చెప్పాలి.పిల్లల్ని తమ చేతులు జోడించి నమస్కారమండి పంతులుగారు, పంతులమ్మ" అని చెప్పడానికి నేర్పించాలి.

వీటి తోపాటు టీచరు క్రమశిక్షణ గురించి పిల్లలకు నేర్పించాలి. ఉదా: తెలుగు తరగతికి వచ్చేటప్పుడు పిల్లలు వరుసగా రావాలి. అల్లరి చేయకుండా నడిచి రావాలి.

### పుట 2

పదజాలం: నా, పేరు.

ఈ పుటలో "నా, పేరు" అనే రెండు పదాలు ప్రవేశపెట్టాలి. ముందుగా టీచరు తనను చూపించి, "నా పేరు...."అని చెప్పాలి. తర్వాత పిల్లలచేత వాళ్ల పేర్లు చెప్పించాలి.

**పుట 3:**

**ఇక్కడ పిల్లలు తరగతికి తన సొంత ఫోటో తెచ్చి, పాఠ్య పుస్తకంలో ఉన్న ఖాళీ స్థలంలో జిగురు వేసి అంటించాలి.**

- **ఈ పుటలో కింద ఇచ్చిన పాట టీచరు పిల్లలకు బోధించాలి. సి.డిలో ఉన్న ఈ పాట పిల్లలకు రెండు మూడు సార్లు వినిపించాలి. తర్వాత టీచరు పాడి, పిల్లల చేత పాడించాలి.**

**పాట: పొద్దున్నే మనం లేవాలి**

**పళ్లను బాగా తోమాలి**

**గ్లాసులో పాలు తాగాలి**

**స్నానం చక్కగా చేయాలి**

**తలనున్నగా దువ్వాలి**

**చక చక బడికి వెళ్లాలి**

**గురువుకు దండం పెట్టాలి**

**చదువు బాగా చదవాలి**

**అమ్మ నాన్న మెచ్చాలి**

**పుట 4**

**పదజాలం: నేను అబ్బాయిని, అమ్మాయిని, కవిని, అమలని**

**ఇక్కడ టీచరు " నేను" అనే పదం ప్రవేశపెట్టాలి. ముందుగా ఉపాధ్యాయులు వారిని చూపిస్తూ, " నేను పంతులమ్మని/ పంతులుగారిని" అని చెప్పాలి. తర్వాత పిల్లలచేత “నేను అబ్బాయిని, నేను అమ్మాయిని” అని చెప్పించాలి.**

**ఉదా:**

**ఉపా: నేను పంతులుగారిని**

**రవీ! నీవు ఎవరివి?**

**కవి: నేను అబ్బాయిని.**

**ఉపా: అమల, నీవు అమ్మాయివి.**

**పై ఉదాహరణలను అనుసరించి" నేను కవిని" నేను అమలని" ప్రవేశపెట్టాలి.**

**పుట 5:**

**పదజాలం: మా, అమ్మ, నాన్న, పేరు, ఆవిడ, ఆయన.**

**ఉపా: ఆవిడ అమ్మ.( అమ్మ బొమ్మ చూపిస్తూ)**

**ఆవిడ ఎవరు?**

**పిల్ల: ఆవిడ అమ్మ**

**ఉపా: అంజనా! నీకు అమ్మ ఉందా?**

అంజన: ఔనండి, నాకు అమ్మ ఉంది.

ఉపా: మీ అమ్మ పేరేమిటి?

అంజన: మా అమ్మ పేరు................

ప్రతి పిల్లల తమ అమ్మ పేరు చెప్పగలగాలి, ఇంకా " మీ, మా" అనే మాటలు కూడా ప్రవేశపెట్టాలి.

(నాన్న బొమ్మ చూపిస్తూ)

ఉపా: ఆయన నాన్న.

ఆయన ఎవరు?

పిల్ల: ఆయన నాన్న

ఉపా: కవి! నీకు నాన్న ఉన్నాడా?

కవి: ఔనండి! నాకు నాన్న ఉన్నాడు.

ఉదా: కవి, మీ నాన్న పేరేమిటి?

కవి: మా నాన్న పేరు .......................

ప్రతి పిల్ల/ పిల్లవాడు తమ నాన్న గురించి కొన్ని విషయాలు చెప్పగలగాలి.

## పుట 6

పదజాలం: కుటుంబం, అమ్మ, నాన్న, తాత, బాబమ్మ, అన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు.

ఈ పుటలో పిల్లలు " కుటుంబం" గురించి తెలుసుకోవాలి. ఇక్కడ కుటుంబ సభ్యులను-" అమ్మ, నాన్న, తాత, బామ్మ, అన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు " మొదలైన పదాలు ప్రవేశపెట్టాలి.

ఉపా: ఆవిడ అమ్మ.

ఆయన ఎవరు?

పిల్లలు: ఆయన నాన్న.

ఉపా: ఆమె అమ్మాయి.

ఆమె పేరు అమల.

ఆమె ఎవరు?

పిల్లలు: ఆమె అమ్మాయి.

ఉపా: ఆమె అక్క.

నీకు అక్క ఉందా?

పిల్లలు: ఔనండి, నాకు అక్క ఉంది.

ఉపా: అంజనా! మీ అక్క పేరేమిటి?

అంజన: మా అక్క పేరు...

పై సూచించినట్లే మిగిత కుటుంబ సభ్యులను ప్రవేశపెట్టాలి .

## పుట 7

ఇక్కడ అమ్మ గురించి ఒక చిన్న పాట రాయబడింది. అందులో ప్రతి వాక్యం చెప్పి, పిల్లలచే పాడించాలి.

అందమైన అమ్మ

ముద్దు ముద్దు అమ్మ

అందమైన అమ్మ

అమ్మ మాట చల్లన

అమ్మపాట కమ్మన

అమ్మ ముద్దు తీయన

అందమైన  అమ్మ

అమ్మ నాకు దైవం

**పుట 8**

పిల్లలచేత చుక్కలను జోడించాలి.

**పుట 9**

పిల్లలచేత చుక్కలను జోడించాలి.

**పుట 10**

ఎడమ పక్క ఉన్న బొమ్మలను కుడి పక్క ఉన్న బొమ్మలతో పోల్చి, ఏది బాగా లేదో సూచించి, “ఇది బాగా లేదు", అని చెప్పి, దాని చుట్టూ పిల్లలచేత సున్న చుట్టించాలి. సరిగా ఉన్న బొమ్మకి “ఇది బాగుంది”  అని  చెప్పించాలి.

**పుట 11**

**పిల్లలచేత చుక్కలను జోడించాలి.**

**పుట 12**

**పిల్లలచేత చుక్కలను జోడించాలి.**

**పుట 13**

**ఎడమ పక్క ఉన్న అక్షరాలను కుడి పక్క ఉన్న అక్షరాలతో పోల్చి, ఏది బాగా లేదో సూచించి, "ఇది బాగా లేదు", అని చెప్పి, పిల్లలచేత సున్న చుట్టించాలి. సరిగ్గా ఉన్న అక్షరానికి "ఇది బాగుంది" అని చెప్పించాలి.**

## Unit 2

**పుట 14/15**

**పదజాలం: ఒకటి, రెండు, మూడు,నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది.**

**ఈ పుటలో పిల్లలకు ఒకటి నించి పది వరకు అంకెలను నేర్పించాలి. టీచరు తెల్లబల్ల మీద బొమ్మలను గీసి, లెక్కపెట్టి పిల్లలకు చూపించి, క్రమంగా బోధించాలి. క్రీడా పద్ధతి వల్ల కూడా అంకెలను బోధించవచ్చు.**

**పుట 16**

**పిల్లలచేత ఎడమ పక్క ఉన్న వేళ్లను లెక్కపెట్టి కుడి పక్కలో ఉన్న బొమ్మలతో జతపరచాలి.**

## పుట 17

పదజాలం: జెండా, నాలుగు, ఎరుపు, నీలం, పసుపు, ఆకుపచ్చ, రంగు.

ఈ పుటలో " జెండా" అనే పదం ప్రవేశపెట్టాలి. దీని తోపాటు ఎరుపు, నీలం, పసుపు, ఆకుపచ్చ అనే రంగులు కూడా పిల్లలకు నేర్పించాలి.

ఉపా: ఇది జెండా.

పిల్లలు: ఇది జెండా.

ఉపా: ఇది ఎరుపు రంగు.

ఇది ఏ రంగు?

పిల్లలు: ఇది ఎరుపు రంగు.

టీచరు వేరే ఎర్రని వస్తువులను చూపించి ఇది ఎరుపు రంగు అని బోధించాలి.

అలాగే నీలం, పసుపు, ఆకుపచ్చ అనే రంగులల్ని కూడా బోధించాలి.

ఉపా: ఇది జెండా (జెండా చూపిస్తూ)

జెండాకి ఎన్ని రంగులు ఉన్నాయి?

పిల్లలు: జెండాకి నాలుగు రంగులు ఉన్నాయి.

ఉపా: అవి ఏవి?/వాటి పేర్లు చెప్పండి!

పిల్లలు: ఎరుపు, నీలం, పసుపు, ఆకుపచ్చ.

**పుట 17**

**పద్యం**

**జెండా**

**ఎగిరే ఎగిరే**

**మారిషస్ జెండా**

**నాలుగు రంగుల**

**మారిషస్ జెండా**

**ఒకటి రెండు**

**మూడు నాలుగు**

**నాలుగు రంగుల**

**మారిషస్ జెండా**

**ఎరుపు నీలం**

**పసుపు ఆకుపచ్చ**

**నాలుగు రంగుల**

**మారిషస్ జెండా**

**ఎగిరే ఎగిరే**

**మారిషస్ జెండా**

**నాలుగు రంగుల**

**మారిషస్ జెండా**

**పుట 18**

**ఈ పుటలో జెండాకి పిల్లలచేత సరియైన రంగులు వేయించాలి.**

**పుట 19**

**పిల్లలు కుడి పక్క ఉన్న బొమ్మలను ఎడమ పక్క ఉన్న బొమ్మలతో జతపరచటానికి నేర్పించాలి.**

**పుట 20**

**పిల్లలచేత చుక్కలను జోడించాలి.**

**పుట 21**

**పిల్లలచేత ఒకే రంగు ఉన్న ఆపల్ పళ్లను గుంపుగా చేయించాలి.(ఇచ్చిన ఉదాహరణను అనుసరించి చేయించాలి).**

**పుట 22**

**పిల్లలచేత చుక్కలను జోడించి రంగులు వేయించాలి.**

**పుట 23**

**పిల్లలచేత ఉదాహరణను అనుసరించి ఇచ్చిన బొమ్మలను జతపరచటానికి నేర్పించాలి.**

**పుట 24/25**

**ఇచ్చిన చుక్కలను జోడించి అక్షరాలకు ఆకారం ఇవ్వాలి.**

**పుట 26/27**

**ఈ పుటలో పిల్లలచేత బొమ్మలను కత్తిరించి, జిగురు వేసి, పుట 26లో అదే రంగు చదరంలో అంటించాలి.**

## Unit 3

### పుట 30

**పదజాలం: బడి, తరగతి, ఆఫీసు.**

**(బడి బొమ్మ చూపిస్తూ)**

**ఉపా: ఇది బడి.**

**: ఇది మా బడి.**

**: ఇది ఏమిటి?**

**పిల్లలు: ఇది మా బడి.**

**ఉపా: మీ బడి పేరేమిటి?**

**పిల్లలు: మా బడి పేరు............**

**ఉపా: ఇది ఆఫీసు.**

**ఇది ఏమిటి?**

**పిల్లలు: ఇది ఆఫీసు.**

**ఉపా: ఇది మా తరగతి.**

**ఉపా: నీవు ఏ తరగతిలో ఉన్నావు?**

**పిల్లలు: నేను తొలి తరగతిలో ఉన్నాను.**

### పుట 31

**పదజాలం: పలక, సంచి, పుస్తకం.**

**ఈ పుటలో పిల్లలకు తెలిసిన కొన్ని వస్తువులను తెలుగులో నేర్పించాలి.**

ఉపా:	ఇది పలక

ఇది ఏమిటి?

పిల్లలు:  ఇది పలక.

"ఇది పలక, ఇది సంచి, ఇది పుస్తకం" అనే వాక్యాలు పిల్లలకు బాగా రావాలి. తర్వాత పిల్లలు తమ తమ రాత పుస్తకాలలో/పలక మీద "పలక, సంచి, పుస్తకం" అనే బొమ్మలను గీయాలి.

పుట 32

పదజాలం: కలం, బలపం, పెన్సిలు, మట్టపలక.

ఇక్కడ " కలం, బలపం, పెన్సిలు, మట్టపలక" అనే పదాలు నేర్పించాలి.

"ఇది కలం", "ఇది బలపం", "ఇది పెన్సిలు", "ఇది మట్టపలక", అనే వాక్యాలు పిల్లలకు బాగా రావాలి. టీచరు మేజా మీద కలం, బలపం, పెన్సిలు, మట్టపలక అనేవి వరుసగా పెట్టి పిల్లలచే వాటి పేర్లు చెప్పించాలి. ఈ క్రమంలో ఈ పేర్లు పిల్లలు నేర్చుకొన్న తర్వాత, క్రమాన్ని మార్చి మళ్లీ అడగాలి. ఒక్కొక్కరిని వంతు వంతుగా ముందుకు పిలిచి వస్తువులను చూపించి వాటి పేర్లు చెప్పించాలి. క్రమానుసారంగా పిల్లలు ఈ చిన్న చిన్న  వాక్యాలు చెప్పగలిగినప్పుడు క్రమాన్ని మార్చి,  ఈ వాక్యాలు చెప్పించాలి. పిల్లలు వంతు  అనుసారంగా ముందుకు వచ్చి వస్తువులను చూపించి  వాక్యాలు చెప్పించాలి.

పుట 33

పదజాలం: మేజా, కుర్చీ, తెల్లబల్ల.

ఉపా:    ఇది మేజా.

ఇది ఏమిటి?

పిల్లలు:  ఇది మేజా.

ఉపా:     ఇది కుర్చీ.

:     ఇది ఏమిటి?

పిల్లలు:  ఇది కుర్చీ.

ఉపా: కుర్చీ చూపించు!

పిల్లలకు “తెల్లబల్ల/నల్లబల్ల” అనే పదాలు కూడా అదే విధంగా బోధించాలి.

ఉపా:    తెల్లబల్ల  రంగు తెలుపు.

తెల్లబల్ల ఏ రంగు?

పిల్లలు: తెల్లబల్ల  రంగు తెలుపు.

అదే విధంగా నలుపు రంగు కూడా బోధించాలి.

పుట 34

పదజాలం: పెద్ద, చిన్న , అది, ఇది.

ఈ పుటలో "పెద్ద, చిన్న "  అనే  విశేషణాలు ప్రవేశపెట్టాలి.

పిల్లలు "పెద్ద, చిన్న "  అనే విశేషణాలతో  చిన్న చిన్న వాక్యాలు  చెప్పగలగాలి.

ఉదా: ఉపా: ఇది మేజా.

: అది మేజా.

: ఇది చిన్న మేజా.

: అది పెద్ద సంచి.

: రవీ! నీవు చెప్పు!

రవి: ఇది చిన్న కుర్చీ.

అది పెద్ద కుర్చీ.

ఉపా: అమలా పెద్ద కుర్చీ చూపించి చెప్పు!

అమల: ( పెద్ద కుర్చీ చూపిస్తూ) ఇది పెద్ద కుర్చీ.

తరగతిగదిలో ఉన్న ఇతర వస్తువులను ఉపయోగించి పెద్ద, చిన్న అనేవి పిల్లలకు నేర్పించాలి.

పుట 35

పిల్లలు పెద్ద బొమ్మలను చిన్న బొమ్మలతో జతపరచాలి.

పుట 36

ఈ పుటలో ఇచ్చిన బొమ్మలలో పిల్లలు చిన్న సంచికి ఎరుపు రంగు, పెద్ద సంచికి నీలం రంగు వేయాలి.

పుట 37

పదజాలం : మీద, కింద, సంచి, బంతి.

ఈ పుటలో "మీద , కింద" అనే మాటలు ప్రవేశపెట్టాలి. ముందుగా టీచరు తన సొంత తరగతిగది పరిసరంలోఉన్న వస్తువుల్ని ఉపయోగించి (ఇంతకు ముందు పిల్లలు నేర్పించిన వస్తువులను ఉపయోగించి) వాచిక చర్య చేయాలి.

ఉపా : రవీ! మేజా చూపించు!

రవి: ఇది మేజా.

ఉపా: ఇది చిన్న మేజా , పెద్ద మేజా ?

రవి:   ఇది పెద్ద మేజా .

ఉషా: అమలా!  నీ సంచి మేజా మీద పెట్టు!

ఉషా:    మేజా మీద సంచి ఉంది.చెప్పండి.

పిల్లలు : మేజా మీద సంచి ఉంది.

ఉషా:    సంచి ఎక్కడ   ఉంది?

:    సంచి మేజా మీద ఉంది.

పై ఉదాహరణను అనుసరించి, కింద అనే పదం కూడా నేర్పించాలి.

## పుట 38/39

పిల్లలచేత ఇచ్చిన చుక్కలను జోడించి అక్షరాలకు ఆకారం ఇవ్వాలి.

## పుట 40

ఇక్కడ చిన్న సంచి, పెద్ద సంచి గురించి ఒక చిన్న పద్యం రాయబడింది. ముందుగా టీచరు తరగతిగదిలోని వస్తువులను, చూపిస్తూ, పద్యం నేర్పించాలి.

ప్రతి వాక్యం చెప్పి, పిల్లలచే చెప్పించాలి.

పద్యం

సంచి సంచి చిన్న సంచి
సంచి సంచి  పెద్ద  సంచి
సంచి సంచి  నా సంచి
సంచి సంచి  నీ సంచి
మేజా మీద నా సంచి

**కుర్చీ కింద నీ సంచి**

**సంచి సంచి చిన్న సంచి**

**పుట 40**

**ఎడమ పక్క ఉన్న అక్షరాలను కుడి పక్క ఉన్న అక్షరాలతో పోల్చి ఏది సమానంగా లేదో సూచించి, "ఇది సమానంగా లేదు " అని చెప్పి , పిల్లలచేత సున్న చుట్టించాలి.**

**పుట 41**

**ఈ పుటలో మాచింగ్ అనే అభ్యాసం ప్రవేశపెట్టాలి. ఈ అభ్యాసంలో ఎడమ పక్కలో ఉన్న బొమ్మలతో సంబంధించిన వస్తువులను జతపరచాలి. ముందుగా టీచరు నల్లబల్లమీద ఉదాహరణలు ఇచ్చి, ఈ అభ్యాసం ఎలా చేయాలో పిల్లలకు స్పష్టంగా చెప్పాలి.**

**పుట 42**

**పిల్లలచేత చుక్కలను జోడించి అక్షరానికి ఆకారం ఇవ్వడానికి నేర్పించాలి.**

**పుట 43/44**

**పదజాలం: తల, జుట్టు, కన్ను, చెవి, బుగ్గ, నోరు, ముక్కు, పెదవి, నాలుక, పళ్లు, ముఖం, మెడ, చేయి, వేళ్లు, పొట్ట, కాలు.**

**ఇక్కడ టీచరు శరీర అవయవాలను నేర్పించాలి. ముందుగా టీచరు “తల, మెడ, చేయి, వేళ్లు, పొట్ట, కాలు” అనేవి బోధించాలి. క్రమక్రమంగా ప్రతి రోజు రెండు, మూడు కొత్త పదాలు ప్రవేశపెట్టాలి.**

ఉపా:  ఇది తల. ( తల చూపిస్తూ)

ఇది ఏమిటి?

పిల్లలు:  ఇది తల( తల చూపిస్తూ)

ఉపా! రవీ!నీ తల చూపించు!

రవి:  ఇది నా తల.

ఉపా: అమలా! నీ తల చూపించు!

అమల!ఇది నా తల.

పై ఉదాహారణను అనుసరించి ముఖంలో ఉన్న భాగాలన్నీ బోధించాలి.

తరువాత పూర్తి శరీర అవయవాలను బోధించాలి.

ఉపా:  ఇది చేయి.

ఇది ఏమిటి ?

పిల్లలు:  ఇది చేయి.

ఉపా:  ఇవి చేతులు.

నాకు రెండు చేతులు ఉన్నాయి.

నీకు ఎన్ని చేతులు ఉన్నాయి?

పిల్లలు: నాకు రెండు చేతులు ఉన్నాయి.

పైన సూచించినట్లు క్రమక్రమంగా పిల్లలకు అన్ని శరీర అవయవాలను బోధించాలి.

**పుట 45/47**

**ఈ పుటలో ఇచ్చిన ఆకారాన్ని కత్తిరించి, పుట 47లో ఉన్న ఉదాహరణను అనుసరించి ఒక మనిషి అకారం ఇచ్చి, అంటించాలి.**

**పుట 48**

**పిల్లలచేత బొమ్మకి ఇష్టమైన రంగులు వేయించాలి.**

**పుట 49**

**ఈ పుటలో కొన్ని అక్షరాలు ఇవ్వబడ్డాయి. వాటిని పిల్లలచేత మళ్లీ రాయించాలి.ఇక్కడ టీచరు పిల్లలకు బాగా సాయపడాలి. ముందుగా నల్లబల్లమీద/తెల్లబల్లమీద ప్రతి అక్షరాన్ని రాసి, ఎలా ఆరంభించాలో, ఏ విధంగా అక్షరాన్ని పూరించాలో, టీచరు స్పష్టంగా రాసి, పిల్లలకు చూపించి, నేర్పాలి.**

**పుట 50**

**పదజాలం: తల, జడ.**

**ఈ పుటలో తల, జడ అనే కొత్త పదాలు ప్రవేశపెట్టాలి. వాటి బొమ్మలు కూడా ఇవ్వబడ్డాయి. పిల్లలు ప్రతి బొమ్మకి సంబంధించిన పదం చదవగలగాలి.**

**Unit 5**

**పుట 52**

**పదజాలం: ఇల్లు, తలుపు, కిటికీ, గోడ, గది, వంటగది.**

ఈ పుటలో "ఇల్లు"అనే పదం ప్రవేశపెట్టాలి. దీనితోపాటు ఇంటికి సంబంధించిన కొన్ని భాగాలు కూడా బోధించాలి.

ఉదా:(వాచిక చర్య)

ఉపా : (ఇల్లు బొమ్మ చూపిస్తూ )

: ఇది ఇల్లు.

: ఇది ఏమిటి?

పిల్లలు : ఇది ఇల్లు.

ఉపా :రవీ ! మీ ఇల్లు చిన్నదా?పెద్దదా?

రవి : మా ఇల్లు చిన్నది.

ఉపా : ఇది కిటికీ.

పిల్లలు: ఇది కిటికీ .

ఉపా : అమలా! కిటికీ చూపించు!

అమల:(కిటికీ చూపిస్తూ) ఇది కిటికీ.

ఉపా :అది తలుపు.(చెప్పండి).

పిల్ల/పిల్లవాడు: అది తలుపు.

ఉపా: అది ఏమిటి?

పిల్ల/పిల్లవాడు: అది తలుపు.

పైన సూచించినట్లు “గోడ, గది, వంటగది” కూడా క్రమక్రమంగా పిల్లలకు నేర్పించాలి.

## పుట 53

ఈ పుటలో ఇచ్చిన ఇంటి బొమ్మకి ఇష్టమైన రంగులు వేయాలి.

## పుట 54

పదజాలం: అలమర, మంచం, గంప.

ఈ పుటలో ఇంటిలో ఉన్న వస్తువులను పెట్టాలి.

ఉపా: ఇది అలమర. (అలమర చూపిస్తూ)

ఇది ఏమిటి?

పిల్లలు:ఇది అలమర.

ఉపా: ఇది ఎలాంటి అలమర?

పిల్లలు: ఇది పెద్ద అలమర.

ఉపా: అలమర దగ్గర ఏమి ఉంది?

పిల్లలు: అలమర దగ్గర గంప ఉంది.

ఉపా: రవి అలమర దగ్గరికి వెళ్లు!

పైనసూచించినట్లు “తలుపు, గంప, పెట్టు, ఎక్కడ” అనేవి క్రమక్రమంగా నేర్పించాలి.

మరి వేరే వస్తువులను ఉపయోగించి ఇలాంటి వాచిక చర్య చేయాలి.

## పుట 55:

పదజాలం: జంతువు, కుక్క, పిల్లి, ఆవు, మేక, ఎలుక, తోక.

ఈ పుట ఉన్న కొన్ని జంతువులను ప్రవేశపెట్టాలి.టీచరు తరగతిగదిలో జంతువుల బొమ్మలను తెచ్చి బోధన చేయాలి.

ఉపా: ఇది కుక్క.(కుక్క బొమ్మ చూపిస్తూ)

ఇది ఏమిటి?

పిల్లలు:ఇది కుక్క

ఉపా: ఎవరి దగ్గర కుక్క ఉంది?

రవి: మా దగ్గర కుక్క ఉంది.

ఉపా: మీ కుక్క పేరేమిటి?

రవి: మా కుక్క పేరు .................

ఉపా: కుక్క ఎలా అరుస్తుంది?

పిల్లలు:కుక్క భౌ భౌ అంటుంది.

ఉపా: ఇది కుక్క తోక.

ఈ కుక్క తోక ఎలా ఉంది?

రవి: ఈ కుక్క తోక పొడుగు.

పై ఉదాహరణను అనుసరించి  వేరే జంతువులను కూడా ప్రవేశించాలి.

పుట 55: పాట

మ్యాప్ మ్యాప్ పిల్లి పిల్ల

మీసాలున్న పిల్లి పిల్ల

ఎవరు లేని వేళలో

ఇలంతా తెగ తిరిగేలే

పాల గిన్నె చూసిందా

గుటుక్కు గుటుక్కు తాగేలే

మ్యాప్...

అక్కడ ఇక్కడ తిరిగేలే

ఎలుకను పట్టి ఆడేలే

అటకపై ఎక్కి ఉండునులే

పగలంతా పడుకునులే

పుట 56: ఈ పుటలో ఇచ్చిన చుక్కలను కలిపి, ఒక పిల్లి, ఒక కుక్క బొమ్మలకు ఆకారం ఇచ్చి, రంగులు వేయాలి.

పుట 56: పాట

మా ఇంటి కుక్క పిల్ల

చక్కనైన కుక్క పిల్ల

తెల్ల తెల్లని కుక్క పిల్ల

ముద్దొచ్చె కుక్క పిల్ల

చిట్టి పాప తన నేస్తం

గెంతుతుంది కుక్క పిల్ల

ఇంట్లో ఎవరు లేకుంటే కాపల ఉండులే కుక్క పిల్ల

కుక్క పిల్ల కుక్క పిల్ల

మా ఇంటి కుక్క పిల్ల

పుట 57:

సి.డిలో ఉన్న కుందేలు-తాబేలు కథ పిల్లలకు చూపించి సులభమైన "వేగంగా, మెల్లగా"లాంటి పదాలు పిల్లలకు బోధించాలి.

పుట 58:

పదజాలం: పక్షి ,కోడి, కోడి పుంజు, బాతు, పావురం,పిచ్చుక.

ఇక్కడ టీచరు పక్షులను ప్రవేశపెట్టాలి.

ఉదా: వాచిక చర్య

ఉపా: ఇది కోడి.

:(కోడి బొమ్మ చూపిస్తూ)

:ఇది ఏమిటి?

పిల్లలు:ఇది కోడి.

ఉపా: కోడి ఒక పక్షి.

: కోడి ఎగురుతుంది.

: కోడి గుడ్డు పెడుతుంది.

: కోడి ఏమి పెడుతుంది?

పిల్లలు: కోడి గుడ్డు పెడుతుంది.

పైన సూచించినట్లు వేరే పక్షులను క్రమ క్రమంగా బోధించాలి.

పుట 58: పక్షులమీద పాఠం పూర్తి చేసినతర్వాత, పక్షుల గురించి జ్ఞానం పెంచుకోడానికి టీచరు పిల్లలకు ఈ కింది పాట బోధించాలి.

- చిట్టి చిలకమ్మ

  అమ్మ కొట్టిందా?

  తోట కెళ్లావా?, పండు తెచ్చావా?

గూట్లో పెట్టావా?, గుటుక్కు మింగావా?

గుటుక్కు మింగావా?

**పుట 59:**

**ఈ పుటలో ఇచ్చిన చుక్కల్నీ కలిపి పక్షి ఆకారం ఇచ్చి, దానికి రంగులు వేయాలి.**

**పుట 60/61/62**

**పిల్లలచేత అక్షరాలను మళ్లీ రాయించాలి.**

**పుట 63**

**పిల్లలచేత పదాలను మళ్లీ రాయించాలి.**

**Unit 6**

**పుట 64** : పదజాలం: గౌను, చొక్కా, లాగు, చీర, చెప్పులు.

**ఈ పుటలో టీచరు "గౌను,చొక్కా, లాగు, చీర, చెప్పులు" అనే మాటలు ప్రవేశపెట్టాలి.**

**ఉపా:( బొమ్మలు చూపిస్తూ)**

: ఇది గౌను.

: అది చొక్కా.

**అమలా! నీ గౌను ఏ రంగు?**

అమల:   నా గౌను నీలం రంగు.

ఉషా:     రవీ నీ  చొక్కా ఏ రంగు?

రవీ:      నా చొక్కా నీలం రంగు.

ఉషా:    ఇది చీర.

ఇది ఏమిటి?

పిల్లలు: ఇది చీర.

ఉషా:    పంతులమ్మ చీర ఏ రంగు?

పిల్లలు: పంతులమ్మ చీర ఎరుపు రంగు.

ఉషా:   ఇవి చెప్పులు.

ఇవి ఏమిటి?

పిల్లలు: ఇవి చెప్పులు.

అలాగే రుమాలు, యునిఫాం మొదలైనవి బోధించవచ్చు.

## పుట 65

కింద ఇచ్చిన చోట్లో పిల్లలు చొక్కా, గౌను, లాగు, చెప్పులు అనే బొమ్మ గీసి, వాటికి రంగులు వేయాలి .

## పుట 66

ఈ పుటలో గుంపులోనున్న ఆకారాలలో, ఎడమ పక్కనున్న ఆకారంలో ఏది సమానంగా  ఉందో దాని చుట్టూ సున్న చుట్టాలి.

## పుట 67

ఈ పుటలో బొమ్మలతోపాటు పదాలు కూడా ఉన్నాయి. ప్రతి బొమ్మ కింద దాని పదం రాయబడింది.పిల్లలు బొమ్మల పదాలు స్పష్టంగా రాయాలి. ఇక్కడా కొంత వరకు పఠనం కూడా చేయాలి.

## పుట 68

ఈ పుటలో జతపరచడం అనే అభ్యాసం ప్రవేశపెట్టాలి. ఈ అభ్యాసంలో ఎడమ పక్క ఉన్న పదాలను కుడి పక్క ఉన్న బొమ్మలతో, జతపరచాలి.

## పుట 69

ఈ పుటలో ఉన్న అభ్యాసంలో, కుడి పక్కలో ప్రతి బొమ్మకి మూడు పదాలు ఇవ్వబడ్డాయి. ఆ పదాల్లో, బొమ్మకు ఏది సరియైనదో ఎన్నుకుని, ఎడమ పక్కలోన ఖాళీ స్థలంలో పిల్లలు రాయాలి.

## పుట 70

ఈ పుటలో ఇచ్చిన వాక్యాలు పిల్లలు చదవగలగాలి.

## పుట 71

ఎడమ పక్క ఉన్న వాక్యాలను చదివిన తర్వాత ఖాళీ స్థలంలో పిల్లలు మళ్లీ రాయాలి.

## పుట 72

పిల్లలచేత బొమ్మకి ఇష్టమైన రంగులు వేయించాలి.

## Unit 7
## పుట 74

**పదజాలం: పండు, అరటి పండు, ఆపల్ పండు, మామిడి పండు, జామ పండు.**

**ఈ పుటలో టీచరు పళ్ల పేర్లు ప్రవేశపెట్టాలి. కావాలంటే టీచరు తరగతిగదిలోకి కొన్ని పళ్లను తెచ్చి, చూపించాలి. ఉదాహరణం: (వాచిక చర్య)**

**ఉపా: ( అరటి పండు చూపిస్తూ)**

**ఇది అరటి పండు.**

**ఇది ఏ పండు?**

**పిల్ల/పిల్లవాడు: ఇది అరటి పండు.**

**ఉపా :అరటి పండు రంగు ఏమిటి?**

**పిల్లలు: అరటి పండు రంగు పసుపు.**

**పై ఉదాహరణను అనుసరించి వేరే పళ్ల గురించి వాచిక చర్య చేయాలి.**

## పుట 75

**ఈ అభ్యాసంలో పిల్లలు రంగు రంగుల కాగితాల ముక్కలు కత్తిరించి పళ్లకి అంటించాలి.**

## పుట 76

**పిల్లలు ఒక అరటి పండు, ఒక ఆపల్ పండు బొమ్మ గీయాలి.**

**పాట:" అరటి చెట్టు" అనే పాట సి.డిలో చూపించి పిల్లలకు నేర్పించాలి.**

## పుట 77/78

**ఉపాధ్యాయుల సహాయంతో పిల్లలు డొమినొ ఆట తయారు చేసి ఆడాలి.**

## పుట 79

**పదజాలం: కూరగాయలు, కాకరకాయ, పనసకాయ బెండకాయ , వంకాయ**

**ఈ పుటలో టీచరు కూరగాయల పేర్లు ప్రవేశపెట్టాలి. టీచరు తరగతి గదిలోకి కొన్ని కూరగాయలను తెచ్చి, చూపించాలి.**

**ఉపా:( కాకరకాయ చూపిస్తూ)**

**ఇది కాకరకాయ.**

**ఇది ఏ కూరగాయ?**

**పిల్లలు: ఇది కాకరకాయ.**

**ఉపా: కాకరకాయ ఏ రంగు?**

**పిల్ల/పిల్లవాడు: కాకరకాయ ఆకుపచ్చ రంగు.**

**పై ఉదారహణను అనుసరించి వేరే కూరగాయ గురించి వాచిక చర్య చేయాలి.**

పాట:

కూరగాయలు కూరగాయలు

వంకాయ ఉల్లిపాయ మిరపకాయ

బెండకాయ బీరకాయ చిక్కుడుకాయ

సొరకాయ దోసకాయ పొట్లకాయ

దొండకాయ కాకరకాయ గుమ్మడికాయ

మునగకాయ బంగాళదుంప టమాట

కారట్ కాప్సికం అల్లం వెలుల్లి

బిట్రుట్ కాబేజ్

కూరగాయలు ఇవే కూరగాయలు

పుట 80

పదజాలం: రొట్టె, మిఠాయి,పాలు, నీళ్లు, కోడి మాంసం, చేప.

ఈ పుటలో ఆహార పదార్థాలకి సంబంధించిన పదాల్ని ప్రవేశపెట్టాలి.

ఉదా: (వాచిక చర్య)

ఉపా:( రొట్టె చూపిస్తూ)

ఇది రొట్టె.

ఇది ఏమిటి?

పిల్లలు: ఇది రొట్టె.

ఉపా:ఇది ఏమిటి?(రొట్టె చూపిస్తూ)

పిల్ల/పిల్లవాడు: ఇది రొట్టె.

ఉపా: మీరు రొట్టె తింటారా?

పిల్లలు: ఔనండి, మేం రొట్టె తింటాం.

ఉపా: నీ సంచిలో రొట్టె ఉందా?

పిల్ల/ పిల్లవాడు: ఔనండి, నా సంచిలో రొట్టె ఉంది.

ఉపా: గ్లాసులో పాలు ఉన్నాయి.

మీరు పాలు తాగుతారా?

పిల్లలు: ఔనండి, మేం పాలు తాగుతాం.

ఉపా: రోజూ పాలు తాగాలి.

పై ఉదాహరణను అనుసరించి వేరే ఆహార పదార్థాలు కూడా బోధించాలి.

## పుట 81

పిల్లలు బెండకాయ, కాకరకాయ తీసుకుని రావాలి. వాటిని కోసి రంగులో ముంచి కాగితం మీద ప్రింటు చేయాలి.

## పుట 82

పదజాలం: పనస, పడవ, ఓడ.

ఈ పుటలో "పనస, పడవ, ఓడ" అనే కొత్త పదాలు ప్రవేశ పెట్టాలి. వాటి బొమ్మలు కూడా ఇవ్వబడ్డాయి. పిల్లలు ప్రతి బొమ్మకి సంబంధించిన పదం చదవగలగాలి.

**పుట 83**

**ఏడమ పక్కన రాసిన పదాలు పిల్లలు మళ్లీ కుడి పక్కన ఇచ్చిన ఖాళీ స్థలంలో రాయాలి.**

**పుట 84**

**ఈ పుటలో జతపరచడం అనే అభ్యాసం పిల్లలు చేయాలి.**

## Unit 8

**పుట 85**

**పదజాలం: చెట్టు, కొమ్మ,పూవు, ఆకు, పండు.**

**ఇక్కడ టీచరు చెట్టు గురించి నేర్పించాలి. బడిలో ఉన్న చెట్లు చూపించాలి.**

**ఉపా: ఇది చెట్టు .( చెట్టు చూపిస్తూ)**

**ఇది ఏమిటి?**

**పిల్ల: ఇది చెట్టు.**

**ఉపా: ఇది కొమ్మ.( కొమ్మ చూపిస్తూ)**

**పిల్ల: ఇది కొమ్మ.**

**పై సూచించినట్లు క్రమక్రమంగా పిల్లలకు చెట్టు భాగాలను బోధించాలి.**

**పుట 86**

**పదజలం: పూవు, గులాబి పూవు, బంతి పూవు, చేమంతి పూవు.**

**ఇక్కడ టీచరు వివిధ పూవులు బోధించాలి. ముందుగా టీచరు స్వయంగా ఈ పూవులను తరగతిలోకి తెచ్చి పిల్లలకు చూపించాలి.**

ఉపా: ఇది గులాబి పూవు.(గులాబి పూవు చూపిస్తూ)

పిల్లలు : ఇది గులాబి పూవు.

ఉపా: ఇది బంతి పూవు.( బంతి పూవు చూపిస్తూ)

పిల్ల/పిల్లవాడు : ఇది బంతి పూవు.

ఉపా: ఇది చేమంతి పూవు.( చేమంతి పూవు చూపిస్తూ)

పిల్లలు: ఇది చేమంతి పూవు.

## పుట 86

ఇక్కడ పూవు గురించి ఒక చిన్న పద్యం  ఉంది. ముందుగా టీచరు పూవులన్నీ చూపించి, పద్యం నేర్పించాలి. ప్రతి వాక్యం చెప్పించాలి.

పద్యం: పూవు

తోటలో పూవులు

రంగు రంగుల పూవులు

పసుపు రంగు బంతి పూవులు

ఎరుపు రంగు గులాబి పూవులు

తెల్లని రంగు చేమంతి పూవులు

తోటలో అందమైన పూవులు

## పుట 87

ఈ  పుటలో పిల్లల్ని రంగు రంగుల కాగితం ముక్కల్ని పూవు బొమ్మకు అంటించాలి.

## పుట 88

ఈ పుటలో బొమ్మలతోపాటు పదాలు కూడ రాయబడినవి. ప్రతి బొమ్మ కింద దాని పదం రాయబడింది. ఇప్పటివరకు పిల్లలకి బొమ్మల పదాలు స్పష్టంగా రావాలి. ఇక్కడ పఠనం కొంత వరకు జరగాలి. పిల్లలు క్రమక్రమంగా అక్షరాలను గుర్తించగలుగుతారు. ప్రతి బొమ్మకి సరియైన పదం కూడా  గ్రహించగలుగుతారు. ఈ పుటలో " వల,దండ,బండ, ఈగ, ఈల " అనే కొత్త పదాలు చదవగలగాలి.

## పుట 89

ఈ పుటలో పిల్లలకి బోధించిన బొమ్మలూ, పదాలూ రాయబడినవి. ఇక్కడ పిల్లలు " జతపరచడం" అనే అభ్యాసం చేయాలి. ముందుగా టీచరు తెల్లబల్లమీద ఉదాహరణలను చూపించి, పిల్లలచేత తెల్లబల్లమీదనే అభ్యాసం చేయించాలి, తర్వాత పాఠ్యపుస్తకంలో అభ్యాసం పూర్తి చేయించాలి.

## పుట 90

ఈ పుటలో బొమ్మల సహాయంతో వాక్యాలు రాయబడినవి. ముందుగా టీచరు ఈ వాక్యాలు తెల్లబల్ల మీద రాసి, చదివి, పిల్లలచేత చదివించాలి.తరువాత ఒక్కొక్కరు పాఠ్య పుస్తకంలో రాసినవి చదవాలి.

**పుట 91**

**ఎడమ పక్క ఉన్న వాక్యాలను చదివించిన తర్వాత ఖాళీ స్థలంలో పిల్లలు మళ్లీ రాయాలి.**

**పుట 92**

**ఈ పుటలో ఉన్న అభ్యాసంలో, కుడి పక్కలో ప్రతి బొమ్మకి మూడు పదాలు ఇవ్వబడ్డాయి. ఈ మూడు పదాల్లో, బొమ్మకి ఏది సరియైనదో ఎన్నుకుని, ఎడమ పక్కలోన ఖాళీలలో పిల్లలు రాయాలి.**

**పుట 93**

**ఈ అభ్యాసంలో ఎడమ పక్కలో బొమ్మలు ఉన్నాయి. కుడి పక్క బొమ్మలకి సంబంధించిన పదాలు ఇవ్వబడ్డాయి. ప్రతి పదంలో ఒక ఖాళీ స్థలంలో ఉంది. పిల్లలు బొమ్మను చూసి ఖాళీ స్థలంలో సరియైన అక్షరం రాసి పదాన్ని పూరించాలి.**

**Unit 9**
**పుట 95**

**పదజాలం: ఈల, ఊయల, ఇసక, బంతి, బొంగరం, ఆట.**

ఈ పుటలో " ఈల, ఊయల, ఇసక, బంతి, బొంగరం, ఆట" అనే కొత్త పదాలు ప్రవేశ పెట్టాలి. వాటి బొమ్మలు కూడా ఇవ్వబడ్డాయి. పదాలతో పిల్లలు చిన్న చిన్న వాక్యాలు చేయగలగాలి. పిల్లలు ప్రతి బొమ్మకి సంబంధించిన పదం చదవగలగాలి.

పుట 96/97

పదజాలం: పరుగెత్తు, తిను, తాగు, కూర్చోను, నిలుచు, నడుచు ఆడు, చదువు, రాయు గెంతు.

ఇప్పటికి పిల్లలు సొంతంగా  చిన్న చిన్న  వాక్యాలు చెప్పగలుగుతారు. ఈ పుటలో కొన్ని క్రియలు ప్రవేశపెట్టాలి. పిల్లలు ఈ క్రియలను ఉపయోగించి చిన్న చిన్న వాక్యాలు మౌఖికంగా చెప్పగలగాలి. వాటిని  నాటకీకరణగా కూడా చేయవచ్చు. ముందుగా టీచరు కొన్ని ఉదాహరణలు ఇచ్చి, తర్వాత పిల్లలచేత సొంత వాక్యాలు చేయించాలి. సహాయంకోసం కొన్ని బొమ్మలు ఇవ్వబడ్డాయి.

పుట 98

పదజాలం: ఇసక, ఊయల, ఆట

ఈ పుటలో " ఇసక, ఊయల, ఆట" అనే పదాలు ప్రవేశపెట్టాలి. వాటి బొమ్మలు కూడా ఇవ్వబడ్డాయి. పిల్లలు ప్రతి బొమ్మకి సంబంధించిన పదం చదవగలగాలి.

**పుట 99**

ఈ పుటలో ఇచ్చిన వాక్యాలు పిల్లలు చదవగలగాలి.

- ఇది మంచం.
- అది అలమర...

**పుట 100**

ఎడమ పక్క ఉన్న వాక్యాలను చదివి ఖాళీ స్థలంలో పిల్లలు మళ్లీ రాయాలి.

**పుట 101**

ఈ అభ్యాసంలో ఎడమ పక్కలో బొమ్మలు ఉన్నాయి. కుడి పక్క బొమ్మలకి సంబంధించిన పదాలు ఇవ్వబడ్డాయి. ప్రతి పదంలో ఒక ఖాళీ స్థలం ఉంది. పిల్లలు బొమ్మను చూసి ఖాళీ స్థలంలో సరియైన అక్షరం రాసి పదాన్ని పూరించాలి.

**పుట 102/103**

**Unit 10**

ఈ పుటలో కొన్ని పదాలు ఇవ్వబడ్డాయి. ప్రతి పదంలో ఒక ఖాళీ స్థలం ఉంది. ఎడమ పక్కలో ఉన్న బొమ్మను చూసి తగిన అక్షరం రాసి పదాన్ని పూరించాలి.

**పుట 104**

ఈ పుటలో కొన్ని పదాలు ఇవ్వబడ్డాయి. ప్రతి పదంలో ఒక ఖాళీ స్థలం ఉంది. పైన ఇచ్చిన అక్షరాల్లో పిల్లలు సరియైన అక్షరాన్ని ఎన్నుకుని పదాన్ని పూరించాలి.

**పుట 105**

ఈ పుటలో పై భగంలో బొమ్మలు ఉన్నాయి. కింది భాగంలో ఇచ్చిన పదాలలో సరియైన పదాన్ని ఎన్నుకుని ప్రతి బొమ్మ కింద రాయాలి.

**పుట 106/107**

కుడి పక్కలో ఉన్న బొమ్మను చూసి, వాక్యంలో ఖాళీ స్థలం పూరించాలి.